بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 02.03.2018 (Telugu)**

# ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రేమ వున్నదని ప్రకటిస్తారు కాని వారి (స) ఆదేశములు, సున్నత్‌ను ఆచరించరు

# ఇస్లామ్ బోధన మేరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు చూపిన ఆదర్శము ప్రకారము మనము తమ సర్వశక్తులనుపయోగించుచు గొప్ప ప్రవర్తనలను అలవర్చుకొనుటకు కృషి చేయాలని సూచించుచున్నది.

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 02.03.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

గొప్ప ప్రవర్తనలను అలవర్చుకొనుట, ప్రతి సందర్భమున సద్గుణములను చూపుట, గృహములలో కూడ సమాజములో కూడ, ప్రతి దశలో గొప్ప సద్గుణములను చూపుట, స్వంత వారితో, బయటి వారితో మంచి ప్రవర్తనలను ప్రదర్శించుట గురించి ఏ ఇతర మతములో తెలుపనంత వివరముగా ఇస్లాంలో బోధించబడెను. దురదృష్టవశాత్తు ఈ కోణములో ముస్లిములే అధములుగా భావించబడుచున్నారు. కర్మలు మాటలకు అనుగుణంగా లేనందు వలన ముస్లిమేతరులు వారిని విమర్శిస్తారు. తమ సమాజము గొప్ప సద్గుణములను అలవర్చుకోవాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగా బోధించారు. ముస్లిములు సాధారణంగా ప్రవక్తతో ప్రేమను ప్రకటిస్తారు కాని వారి సల్లల్లాహు అలైహి వసల్లం మాటలను, సున్నత్‌ను కొద్దిగానే ఆచరిస్తారు. ముస్లిముల ఈ స్థితిని దృష్టియందుంచుకొని ఈ స్థితులు ఏర్పడినప్పుడు అల్లాహ్ తఆలా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. కాని ఇటువైపు దృష్టి సారించుటకు వీరు నిరాకరించుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి అనుయాయుల పట్ల అతి దారుణమైన అసభ్య భాషను వీరు వాడుచున్నారు. ప్రపంచములో ప్రతి చోట ముస్లిమేతరులు వీరిని విమర్శిస్తారు. ఇస్లామ్ బోధన మేరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు చూపిన ఆదర్శము ప్రకారము మనము తమ సర్వశక్తులనుపయోగించుచు గొప్ప ప్రవర్తనలను అలవర్చుకొనుటకు కృషి చేయాలని సూచించుచున్నది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణను చూచినచో ఆశ్చర్యకర ప్రామాణికము కనిపించును. వారి సంసార పరిస్థితులను చూచినచో ఒక చోట వారు తమ ఒక భార్య మరొక భార్య పొట్టితనాన్ని అవహేళన చేయగా వారమె పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తపరచిరి. మరో చోట పిల్లలను గొప్ప సద్గుణములు పాటించాలని ప్రజల ఫలముల వృక్షములపై రాళ్లు కొట్టి వాటి కాయలను వృధా చేయకూడదని ఉపదేశించారు. ఒక బాలుడు వేగంగా తన చేయ్యిని కంచము (ప్లేటు) లో త్రిప్పగా అతన్ని ఇట్లు ఉపదేశించిరి. బిస్మిల్లాహ్ చదివి తన కుడి చేతితో భుజించుము. తన ముందు నుండి తినుము. పెద్దలై గొప్ప సద్గుణములు పాటించే విధముగా పిల్లలకు తగిన శిక్షణ అందించవలెను.

అబద్ధమొక పాపము. సత్యమొక పుణ్యము. దీనిని బాల్యము నుండే పిల్లల మనసులో నాటుకుపోయేందుకు వారిట్లు ఉపదశించారు. ఒక అనుచరుడు తమ బాల్యపు సంఘటనను ఇట్లు తెలిపిరి. ఒక సారి మా ఇంటికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చిరి. నేను నా బాల్యము వలన కొద్ది సమయము తరువాతనే వారక్కడ వుండగానే ఆడుకోవడానికి నేను బయటికి వెళ్లసాగితిని. ఈ శుభకరమైన వాతావరణము నుండి దూరము పోకుండా వుండుటకు నా తల్లి ఇటు రా నువ్వు ఇక్కడే వుండు నేను నీకొక వస్తువు ఇస్తానని అనెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులుగా నా తల్లితో ఇట్లనిరి. నీవు ఇతనికి ఏమైనా ఇవ్వదచితివా? అవును, నేను అతనికి ఒక ఖర్జూరము ఇస్తానని తల్లి అనెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీవిట్లు సంకల్పించనిచో బాలున్ని పిలుచుటకు మాత్రమే అన్నచో అబద్ధము చెప్పి పాపమునకు పాల్పడెదవు. సత్యపు ప్రాముఖ్యత, అసత్యముతో ద్వేషమును ఆ బాలునికి బాల్యములోనే స్పష్టమయ్యెను. పెద్దగయ్యేంత వరకు వారు దానిని గుర్తుంచుకొని ఉల్లేఖించారు.

ఒక సారి ఒక వ్యక్తితో ఇట్లనిరి. నీవు అన్ని పాపములను వీడలేక పోయినచో అబద్ధమును విడిచిపెట్టుము. ఇంత సున్నితముగా అబద్ధము నుండి దూరముండుట, సత్యముపై నిలుచుట ఈ ప్రమాణము నేటి ముస్లిములు కలిగివున్నారా!

మనమీ ప్రమాణాలు కలిగివున్నామా లేదా మనము పరిశీలించుకోవలెను. మరో కథనములో వారు సల్లల్లాహు అలైహి వసల్లం పెద్ద పాపము గురించి తెలుపుచు ఇట్లనిరి. అన్యారాధన, తల్లిదండ్రుల అవిధేయత పెద్ద పాపము. కథకుడు ఇట్లనెను. వారు గోడకు ఒరిగి కూర్చొని ఈ మాటలు మాట్లాడిరి. అనంతరం లేచి నిటారుగా కూర్చొని ఇట్లనిరి. జాగ్రత్తగా వినుము. అబద్ధమాడుట, అసత్య సాక్ష్యమిచ్చుట. వారీ విషయమును చాలా సార్లు అనిరి. అంటూనే పోయిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇక మౌనము పాటించినచో బాగుండునని మేము భావించితిమి. మరో విధముగా కూడ మనము వారి సద్గుణములను ఇట్లు తిలకించెదము. ఒక గ్రామీణుడు మస్జిదులో మూత్ర విసర్జన చేయుచుండగా అతన్ని నివారించుటకు ప్రజలు పరుగెత్తిరి. వారిట్లనిరి. అతన్ని విడిచిపెటండి. అతను మూత్ర విసర్జన చేసిన చోట నీళ్లు పోయుము. అందుకు ఆ గ్రామీణుడు జీవితాంతం ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఋణపడి వుండెను.

మరో సందర్భమున వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీవు మంచి చేయుచున్నవా లేదా చెడు చేయుచున్నవా తెలుసుకోదలచినచో నీ పొరుగునున్న వ్యక్తులు నీ గురించి ఏ అభిప్రాయము కలిగివున్నారో తెలుసుకొనుము. ఇలాగే అధికారులకు ఇట్లు సూచించారు. మీరు తమను తాము జాతి సేవకులుగా భావించుచు, తమ శక్తి సామర్థ్యములను మొత్తం వినియోగించుచు ప్రజల సేవ చేసినప్పుడే మీ గొప్ప ప్రవర్తనలు తెలియును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మన నాయకులలో, అధికారులలో ఈ ప్రమాణములు ఎక్కడ కనిపించుచున్నవి. మన జమాఅత్ హెూదాదారులు ఇటు వైపు శ్రద్ధ వహించవలెను.

మక్కా విజయము సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ప్రవర్తనలను ప్రదర్శించిరి. ప్రాణ శత్రువులుగా వున్న, వరుసగా ఇబ్బందులకు గురి చేసిన శత్రువులను కూడ వారు క్షమించిరి. ఈ బహిరంగ క్షమాపన వలన చాలా మంది ఇస్లాంలో ప్రవేశించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ప్రవర్తనలను ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు ప్రస్తావించిరి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనుద్దేశించి అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَاِنَّكَ لَعَلٰى خُلُقٍ عَظِيْمٍ అనగా నీవు గొప్ప ప్రవర్తనలు కలిగివున్నావు. దీని భావమేమనగా సర్వ ప్రవర్తనలు అనగా దాన ధర్మము, ధైర్యము, న్యాయము, కరుణ, ఉపకారము, సత్యము, సాహసము మొ॥ అన్ని నీలో గలవు.

గొప్ప ప్రవర్తనలు ప్రదర్శించు వివిధ స్థితులను ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలా ఇట్లనిరి. మానవుని సద్గుణముల ఎల్లప్పుడు రెండు విధాలుగా బహిర్గతమగును. ఒకటి కష్టకాలములో మరొకటి సుఖకాలములో. ఒకే స్థితి వుండి రెండవది లేనిచో ప్రవర్తనలు తెలియవు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవర్తనలను అల్లాహ్ తఆలా సంపూర్ణము చేయదలచినందులకే వారు మక్కాలో కొంత మదీనాలో కొంత జీవితము గడిపిరి. మక్కాలోని పెద్ద పెద్ద శత్రువులు బాధించినప్పుడు సహనమును ప్రదర్శించిరి. వారు అతి కఠినముగా ప్రవర్తించినను వారితో ఎంతో ఓపిక, నిర్మలముగా వ్యవహరించిరి. అల్లాహ్ తఆలా తరపున వచ్చిన సందేశమును అందించుటలో ఎలాంటి నిర్లక్ష్యము వహించలేదు. వారికి మదీనాలో అధికారము లభించినప్పుడు ఆ శత్రువులే బంధించి ప్రవేశపెట్టబడగా వారిలోని అధికులను క్షమించిరి. ఈ గొప్ప ప్రవర్తనలు ఎంత మధురముగా వుండెననగా ప్రజలు ముగ్ధులైరి, ఒక మహిమ చూపెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మమ్ముద్దేశించి ఇట్లనిరి. ఈ సున్నత్‌ను మీరు అనుసరించదలచినచో మంచి ప్రవర్తనలను అలవర్చుకోగలరు, ప్రతి గుణమును సమయ సందర్భమును బట్టి వినియోగించుము. అప్పుడు మీరు కూడ మహిమాన్వితులు కావచ్చును. ఇంకా వారిట్లనిరి. మహిమల గురించి ప్రజలు ఏదో ఒక విధముగా సాకులు చెప్పి విడిచిపెడుతారు. కాని ప్రవర్తనలు ఎటువంటి మహిమ అనగా ఎవరు నిరాకరించలేరు. ఇందుకే మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అన్నిటికంటే పెద్ద మహిమ ప్రవర్తనల మహిమయే ఇవ్వబడెను. అందుకే ఇట్లనెను. وَاِنَّكَ لَعَلٰى خُلُقٍ عَظِيْمٍ ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని రకాల ప్రవర్తనలు, శక్తి నిరూపణ, ప్రవక్తలందరి మహిమల కంటే గొప్పగా వుండెను. కాని వారి సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవర్తనల మహిమ మొదటి స్థానములో వుండెను. చరిత్రలో దానికి సాటి లేదు. ఇంకా ఇట్లనిరి. దుష్ప్రర్తనలను వీడి సత్ప్రవర్తనలను అలవర్చుకొన్న వ్యక్తికి అదే మహిమ అగును. ఉదా॥ అతి కోపగిష్టి. కఠిన మనస్కుడు దురలవాట్లను వీడి కరుణ, క్షమాగుణమును అలవర్చుకొన్నచో లేదా లోభితనమును వీడి దానము, ఈర్ష్యను వీడి సానుభూతిని పొందినచో ఇది నిస్సందేహముగా చమత్కారమే. గర్వము, అహంకారమును వీడి వినయము, వినమ్రతను అలవర్చుకొన్నచో ఈ వినయము చమత్కారమగును.

మహిమాన్వితుడు కావాలని మీలో ఎవరు కోరుకోరు. మానవుడు పరిస్థితిని చక్కదిద్దుకోవలెను. ఎందుకనగా ప్రభావితము అంతము కాక, దీని లాభము దూర దూరము వరకు చేర్చు మహిమ ఇది. అనేక దుర్మార్గులు ఏ మహిమను నమ్మరు కాని ప్రవర్తనలను చూచి తల దించుకుంటారు. అంగీకారము తప్ప మరే దారి కానరాదు. ప్రవర్తనల మహిమను చూచిన తరువాతనే సత్య ధర్మమును స్వీకరించినట్లు అనేకు జీవిత చరిత్రలో మీరు చూడగలరు. ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రవర్తనలు రెండు రకములు. ఒక దానిని నేటి ఆధునిక విద్యావంతులు

ప్రవేశపెట్టుతారు. భేటి మొదలగు సందర్భములలో నోటితో అవును అవునని తల వూపుతారు. కాని హృదయములో దాంబికము, కపటముండును. ఈ ప్రవర్తనలు పవిత్ర ఖుర్‌ఆన్‌నకు విరుద్ధమైనవి. నిజమైన సానుభూతి చూపుట రెండవ ప్రవర్తనలు. హృదయములో దాంబికము, కపటముండకూడదు. అల్లాహ్ తఆలా ఇట్లనెను. اِنَّ اللّٰہَ یَاۡمُرُ بِالۡعَدۡلِ وَالۡاِحۡسَانِ وَاِیۡتَآیِٔ ذِی الۡقُرۡبٰی۔ ఇవి సంపూర్ణ పద్ధతులు. న్యాయము చేయండి. న్యాయమును పాటించండి. వాస్తవమును ప్రస్తావించండి! ఉపకారము చేయవలసిన అవసరమున్న చోట ఉపకారము చేయండి. దీనిని మించి తల్లి తన బిడ్డతో లేదా సమీప బంధువు తమ సమీప బంధువునితో వ్యవహరించినట్లు వ్యవహరించగలరు. ఇది సంపూర్ణ పద్ధతి. ప్రతి సంపూర్ణ పద్ధతి, మార్గదర్శనము దైవ శాసనములో గలదు. దానిని పెడచెవిన పెట్టిన వారు మరెక్కడా మార్గదర్శనము పొందరు. మంచి బోధన ప్రభావితమగుటకు పవిత్రత అవసరముండును. దాని నుండి దూరమున్న వారిని మీరు సమీపము నుండి చూచినచో వారిలో మలినము తప్పక కనిపించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ప్రవర్తనలు ఇతర పుణ్యములకు తాళం చెవి. ప్రవర్తనలను చక్కదిద్దుకొని వారు క్రమేణ దుష్టులైపోతారు. ప్రపంచములో ప్రతి వస్తువు ఉపయోగపడునని నా నమ్మకము. విషము, మలినము కూడ పనికి వచ్చును. తుదకు ఇస్టర్‌కిన్యా అను విషము కూడ పనికివచ్చును. ఎముకలను ధృఢపరచును. కాని సద్గుణములను పొంది లాభదాయక ఉనికి కాని వ్యక్తి ఏ విధముగాను పనికిరాడు.

ప్రవర్తనలను సవరించుకొనుట చాలా ముఖ్యము. ఎందుకనగా పుణ్యములకు ప్రవర్తనలే తల్లి . కొందరు యాచకున్ని చూచి కోపగించుకొనుటకు అలవాటు పడిపోతారు. మౌల్వీ లక్షణములున్నచో దానము చేసే బదులు భిక్షాటన గురించి భాషణము చేయడం మొదలు పెడతారు. తాను మౌల్వీ అను ప్రభావము వేయుటకు ఎదుటి వ్యక్తిని అతి సోమరి అని కూడ అంటారు. యాచకుడు ఆరోగ్యవంతునిగా వుండినను యాచించినచో అతనే పాపానికి పాల్పడునని ఆలోచించరు. అతనికి ఏమైనా దానము చేసినచో పాపము కాదు. హదీసులో لو اتاك راكباً అను పదములు గలవు. అనగా యాచకుడు స్వారిపై వచ్చినా అతనికేదైనా ఇవ్వవలెను. పవిత్ర ఖుర్‌ఆన్‌లో وَاَمَّا السَّآئِلَ فَلَا تَنۡهَرۡ అనగా యాచకున్ని నీవు గద్దించకుము అని గలదు. యాచకున్ని గద్దించకూడదని గుర్తుంచుకొనుము. దీనితో అన్ని రకాల దుష్ప్రవర్తనకు బీజము పడును. యాచకన్ని తొందరగా కోపగించుకోకపోవడము సద్గుణమనబడును. ఇది షైతాన్ కోరిక. మిమ్ములను పుణ్యము నుండి దూరముంచి, దుష్టత్వమునకు వారసులుగా అది చేయదలచెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. తల్లిదండ్రులు అహ్మదీయులు కానిచో లేదా వ్యతిరేకించుచున్నచో వారితో ఎలా వ్యవహరించవలెనని మన సమాజములో ప్రశ్న ఎదురగును. షేక్ అబ్దుర్రహ్మాన్ ఖాదియాని గారికి వారి తండ్రి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి. వారి కొరకు దుఆ చెయ్యుము. అన్ని రకాలుగా సాధ్యమైనంత వరకు వారిని సంతోషపెట్టవలెను. గతము కంటే వెయ్యి రెట్లు ఎక్కువ ప్రవర్తనలు చూపి వారిని ఇస్లాం సత్యమును అంగీకరించేటట్లు చేయుము. ఎందుకనగా వారు ముస్లిములు కారు. కనుక వారు ఇస్లాం సత్యమును అంగీకరించేటట్లు వారికి తమ ఆదర్శమును చూపుము. ప్రవర్తనల మహిమకు మరే రకమైన మహిమ సమానము కారాదు. నిజమైన ఇస్లాం ప్రమాణము ప్రకారము మానవుడు గొప్ప ప్రవర్తనలను పాటించును. అతడొక ప్రత్యేక వ్యక్తిగా మారును. దేవుడు బహుశా నీ ద్వారా వారి హృదయములో ఇస్లాం ప్రేమ పుట్టించవచ్చును. తల్లిదండ్రులకు సేవలందించకూడదని ఇస్లాం బోధించదు. ధర్మమునకు ఆటంకముగా ఏర్పడని ప్రాపంచిక విషయములలో పూర్తిగా వారి విధేయత వహించవలెను. మనస్ఫూర్తిగా వారికి సేలందించుము. ఒక సందర్భమున వారిట్లనిరి. ప్రవర్తనలే మానవులలో పశువులలో తేడాను చూపించును. స్థితిలో, సంఖ్యలో పశువులు తేడా చేయలేవు. తమ ముందున్న దానిని అది తినును. తుదకు వాంతి చేసుకొనును. మేము చూచినట్లు ఇక్కడ కొందరి పరిస్థితి ఇటులనే వున్నది. ధర్మ బద్ధముగా లేదా అక్రమంగా ఏది లభించినా ఆహారమైనను లేదా ప్రజల సొమ్ము అయినను దానిని తినుటకు ప్రయత్నిస్తారు.

రెండవ విషయమేమనగా సక్రమము, అక్రమములో పశువు తేడా చేయలేదు. ఇది పొరుగువారి పంట నేనిందులో పోకూడదని ఎద్దు తేడా చేయలేదు. ప్రవర్తనల సూత్రములను నిర్లక్ష్యము చేయువాడు మానవుడే కాదు. అనాథల ధనమును తినుటకు సంకోచించరు. అక్రమ పద్ధతిలో తినిన వారు నరకవాసులగుదురు. రెండు కోణములు గలవని గుర్తుంచుకోగలరు. ఒకటి దైవ వైభమునకు విరుద్ధముగానున్నది ప్రవర్తనలకు విరుద్ధముగా కూడ వుండును. రెండవది ప్రజల పట్ల సానుభూతి. ఇందుకు వ్యతిరేకంగా వున్న వ్యక్తి కూడ ప్రవర్తనలకు విరుద్ధముగా వుండును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ హక్కులను చెల్లించని వారు, అతని వైభవమును నమ్మనివారు, అతన్ని ఆరాధించనివారు, అతని మాటల పట్ల శ్రద్ధ వహించని వారు. అతని ప్రీతిని పొందుటకు ప్రయత్నించనివారు ప్రవర్తనలకు విదర్ధుముగా వున్నారు. ప్రజల హక్కులు చెల్లించని వారు, అక్రమంగా వారి ధనము తినువారు, నష్టము కలిగించుటకు ప్రయత్నించువారు లేదా మరో రకంగా చెడుగా ప్రవర్తించేవారు కూడ ప్రవర్తనలకు విరుద్ధముగా వున్నవారే. విచారము! మానవుని జీవిత అసలు ఉద్దేశము

గురించి ఆలోచించేవారు చాలా తక్కువే వున్నారని వారన్నారు.

మరో దుష్టత్వము గర్వము, ఇది పుణ్యముల నుండి దూరము చేయడమే కాక అల్లాహ్ అసంతృప్తికి కారణమగును. వారు (అ) ఇట్లనిరి. మానవునిలో చెడు ప్రవర్తనల భూతములు చాలా వున్నవి. ఇవి వెలువడడం మొదలైనప్పుడు వెలువడుచూనే వుండును. కాని అన్నిటికంటే చివరి భూతము గర్వము అతనిలోనే వుండును. అల్లాహ్ తఆలా శుభము, మానవుని నిజమైన ఆరాధన, దుఆలతోనే అది నాశనమగును. చాలా మంది తమను తాము వినమ్రులని భావిస్తారు. కాని వారిలో కూడ ఏదో ఒక రకంగా గర్వము వుండును. కనుక గర్వపు అతి సూక్ష్మమైన రకముల నుండి దూరముండవలెను. కొన్ని సార్లు ఆస్తి వలన గర్వము ఏర్పడును. గర్వితుడైన ధనికుడు ఇతరులను బిచ్ఛగాడిగా భావించును. నాకు పోటీగా ఏవరున్నారని అనును. కొన్ని సార్లు వంశము, జాతి గర్వముండును. నేను గొప్ప జాతి వాడిని, మరొకుడు నీచ జాతివాడని భావించును. కొన్ని సార్లు విద్య వలన కూడ గర్వము ఏర్పడును. ఒకడు తప్పుగా మాట్లాడినచో తక్షణమే పట్టుకొని ఇతనికి ఒక్క అక్షరం మాట్లాడరాదని అల్లిరి చేయును. సారాంశమేమనగా గర్వము అనేక రకాలుగా వుండును. ఇవన్నియు మానవున్ని పుణ్యముల నుండి దూరముంచును. ప్రజలకు లబ్ది చేకూర్చుకుండా చేయును. కనుక వీటన్నిటి నుండి దూరముండవలెను.

తమ జమాఅత్‌నకు ఉపదేశము చేయుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. తాను గతములో ఎట్లుండెనో ఇప్పుడెట్లున్నాడోనని తమ ప్రవర్తనలలో మార్పును తమ పొరుగువారికి చూపువాడు ఒక చమత్కారము చూపును. దీని ప్రభావము పొరుగువారిపై గొప్పగా పడును. ఒక వ్యక్తి ఒక సంస్థలో చేరినప్పుడు ఆ సంస్థ గౌరవ మర్యాదలను లెక్క చేయకుండా దానికి వ్యతిరేకంగా వ్యవహరించినచో అల్లాహ్ శిక్షకు అర్హుడగును. ఎందుకనగా అతడు తనను మాత్రమే నాశనము చేయక ఇతరుల కొరకు చెడు ఆదర్శమై వారిని పుణ్యము, మార్గదర్శనము నుండి దూరముంచును. మీకు సాధ్యమైనంత వరకు అల్లాహ్‌తోనే యాచించుము. సర్వ శక్తులనుపయోగించి తమ బలహీనతలను దూరము చేయుటకు ప్రయత్నించుము. విఫలమైన చోట సత్యము, నమ్మకముతో చేతులెత్తుము. ఎందుకనగా అతి వినయముతో ఎత్తిన చేతులు ఎన్నడు విఫలము కావు. మా వేలాది దుఆలు ఆమోదించబడినవని మేము అనుభవముతో చెప్పుచున్నాము.

మనము ప్రవక్త ఆదర్శమును అనుసరించుచు అన్ని విధాలుగా, ప్రతి సందర్భమున, ప్రతి చోట, ప్రతి రకంగా తమ ప్రవర్తనలను మెరుగుపరచుకొనుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ప్రపంచమునకు చూపుటకే కాక అల్లాహ్ ప్రీతిని పొందుటకు మన ప్రవర్తనల ప్రమాణములుండవలెను. ప్రజల పట్ల సానుభూతి మన హృదయములో వుండవలెను. మనము ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించితిమి. కనుక మన ఏ పని కూడ ఇస్లాం, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, మసీహ్ మౌవూద్‌ను అపనిందకు గురి చేయుటకు కారణము కాకూడదు. ఇస్లాం అందమైన బోధనను మనము అందించేవారము కావలెను. ప్రపంచమును దీనిచే ప్రభావితము చేయవలెను. దీనిని మించి మనము మన ప్రవర్తనల ప్రమాణమును పెంచుకొనుటకు అనుక్షణం ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లి దుఆ చేయుచు అల్లాహ్ తఆలా సహాయము పొందువారమగుదుము గాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజుల తరువాత డిఫెన్స్ సొసైటి కరాచి వాస్తవ్యవలైన గా॥ షేక్ అబ్దుల్ హమీద్ కుమారులైన షేక్ అబ్దుల్ మజీద్ గారి అంత్యక్రియ ప్రార్థన చదివింతును. 15 పిబ్రవరి తేదీన 88 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. اناللهوانااليەراجعون- వీరి సద్గుణములను హుజూర్ ప్రస్తావించిరి. నమాజుల తరువాత వీరి అంత్యక్రియ ప్రార్థన కూడ చదివించిరి.

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................